ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 194 మంగళవారం 22-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..



# 25 నుంచి రేషన్‌కార్డులు

- ఆగస్టు 10 వరకు మండలాల వారీగా పంపిణీ
- జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు పాల్గొనాలి
- మనకు రైతులే ముఖ్యం.. వారికంటే ఎవరూ ఎక్కువకాదు
- అన్నదాతలకు నష్టం జరిగే పని ఎవరు చేసినా ఉపేక్షించం
- ఎరువుల లభ్యతను ఎప్పటికప్పుడు రైతులకు తెలపాలి
- కలెక్టర్లు ఉదయం 7 గంటలకే ఫీల్డ్‌లో ఉండాలి
- ఏ రోజు ఏం చేశారనే వివరాలు నాకు పంపాలి
- వాతావరణ వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలపాలి
- కలెక్టర్లకు అత్యవసర ఖర్చుల కింద వారి ఖాతాలో కోటి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
- బీసీ రిజర్వేషన్లకు నమూనాగా తెలంగాణ!
- దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లు పెంచాలంటూ ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతున్న ఏఐసీసీ
- 24న ఢిల్లీకి రేవంత్‌రెడ్డి.. రాహుల్‌గాంధీ, ఖర్గేతో భేటీ

**హైదరాబాద్, జూలై 21:** రాష్ట్రంలో రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు నిర్వహించనున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 15 రోజుల పాటు మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలకు జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. ప్రభుత్వానికి రైతులే ప్రాధాన్యమని, వారి కంటే ఎవరూ ఎక్కువ కాదని స్పష్టం చేశారు. అన్నదాతలకు కష్టం, నష్టం జరిగే పని ఎవరు చేసినా ఉపేక్షించేదని లేదని హెచ్చరించారు. పంటల సాగుకు తగ్గట్టుగా ఎరువులను అందుబాటులోకి తీసుకురా వాలని, ఎరువుల లభ్యత వివరాలను ప్రజలకు తెలియజేసేలా ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎరువుల అంశంపై రైతులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా టోల్ ఫ్రీ నంబరుతో బోర్డులను బస్‌స్టాపలు, జనం తిరిగే ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలన్నారు. వానాకాలం సన్నద్ధత, వ్యవసాయం, నీటి పారుదల, సీజనల్ వ్యాధులు, విపత్తు నిర్వహణ, రేషన్‌కార్డుల పంపిణీ అంశాలపై సోమవారం సాయంత్రం సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాల కలెక్టర్లు ఉదయం 7 గంటలకే ఫీల్డ్‌కు వెళ్లాలన్నారు. ఏ రోజు ఏ కలెక్టర్ ఏం చేస్తున్నారనే విషయాలను తనకు తెలియజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. వానాకాలంలో వరదలు, అంటువ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షంతో వచ్చే నీటిని ఒడిసిపట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ వివరాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. అవసరమైతే ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకుని, రాష్ట్ర స్థాయి అధికారులతో, వాతావరణ శాఖ అధికారులతో చర్చించాలని, కనీసం 3గంటల ముందుగా ప్రజలకు వాతావరణం, వర్షం వివరాలను తెలియజేయాలన్నారు. తద్వారా ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చూసే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇస్తుందని, ఇది నిరంతర ప్రక్రియ అని సీఎం రేవంత్ అన్నారు. 7లక్షల మందికి కొత్త కార్డులు ఇచ్చామని, ప్రస్తుతం రాష్ట్రంలో 96,95,299 కార్డులున్నాయని, దాదాపు 3.12 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో రేషన్‌కార్డుకు విలువ పెరిగిందన్నారు.

# ఆంధ్రాలో ఎకరా అమ్మితే..

## తెలంగాణలో రెండెకరాలు వస్తోంది!

- 18 నెలల్లోనే రాష్ట్ర పరిస్థితి తారుమారైంది
- భూముల ధరలు దారుణంగా పడిపోయాయి
- రేవంత్ పాలనలో ఓట్లప్పుడే రైతు బంధు: హరీశ్



**గజ్వేల్/హైదరాబాద్, జూలై 21:** గతంలో తెలంగాణలో ఎకరం అమ్మితే ఆంధ్రాలో పది ఎకరాలు వచ్చేదని, ఇప్పుడు ఆంధ్రాలో ఎకరం అమ్మితే ఇక్కడ రెండు ఎకరాలు వస్తోందని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. పద్దెనిమిది నెలల్లో తెలంగాణ పరిస్థితి తారుమారైందని, భూముల ధరలు దారుణంగా పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కార్లు, మోటారు సైకిళ్లను అప్పులోళ్లు గుంజుకుపోతున్నారని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ హయాంలో వరి నాట్లకు ముందు రైతు బంధు ఇస్తే... ఇప్పుడు రేవంత్‌రెడ్డి ఓట్లకు ముందు మాత్రమే రైతుబంధు ఇస్తున్నాడని విమర్శించారు. డబ్బాలో ఓట్లు పడగానే.. రైతు బంధును ఎగ్గొడుతున్నాడని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ వచ్చాక ఎరువుల కోసం చెప్పులు 'క్యూ'లో పెట్టి ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కొత్త పింఛన్లు ఇవ్వకపోగా.. రెండు లక్షల పింఛన్లు నిలిపివేశారని దుయ్యబట్టారు. హామీలను విస్మరించి.. పోలీస్ పహారాలో తిరుగుతున్న రేవంత్‌రెడ్డికి అశోక్‌నగర్ వెళ్లే దమ్ముందా? అని ప్రశ్నించారు. ఓటర్ల వద్దకు వెళ్లి రేవంత్ చేస్తున్న మోసాలు, గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను వివరించాలని కార్యకర్తలకు సూచించారు. సిద్దిపేట, మెదక్‌లో మెజారిటీ ఎంపీటీసీ స్థానాలను గెలుచుకుంటామని, 16-18 జిల్లా పరిషత్‌లు కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

### కల్లు దుకాణాలు బంద్ చేస్తే..ఊరుకోం

రాష్ట్రంలో కల్లు దుకాణాలను బంద్ చేస్తే కాంగ్రెస్ సర్కార్‌ను స్తంభింపజేస్తామని బీఆర్ఎస్ నేతలు వి.శ్రీనివాసగౌడ్, బూడిద భిక్షమయ్యగౌడ్, పల్లె రవికుమార్‌గౌడ్ హెచ్చరించారు. లిక్కర్ మాఫియాకు తలొగ్గి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కల్లు గీత వృత్తిని బంద్ చేయాలని చూస్తోందని ఆరోపించారు. కులవృత్తులను నాశనం చేయాలని చూస్తే ఊరుకోమని, కేసీఆర్ సీఎం కాగానే మళ్లీ కల్లు దుకాణాలను తెరిపిస్తామని పేర్కొన్నారు.

# అనిల్ హత్య కేసులో ఐదుగురి అరెస్టు

**మెదక్, జూలై 21:** మెదక్ జిల్లా పైతర గ్రామానికి చెందిన యువ నాయకుడు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ హత్య కేసు దర్యాప్తులో పోలీసులు కీలక ముందడుగు వేశారు. హత్య ఘటనలో ఏడుగురికి ప్రమే యం ఉందని పోలీసులు భావిస్తున్నారు. నిందితుల్లో ఐదుగురిని అరెస్టు చేశారు. ఇద్దరు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. గ్రామానికే చెందిన సోమన్నగారి రవీందర్‌రెడ్డి, అనిల్‌కు మధ్య విబేధాలే హత్యకు దారితీశాయని పోలీసులు ఓ అంచనాకొచ్చారు. మారెల్లి అనిల్ ఈ నెల 14న హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన సమావేశానికి హాజరై తిరిగి వస్తుండగా, రాత్రి కొల్చారం మండలం వరిగుంతం గ్రామ శివారులో ఆయన్ను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపిన సంగతి తెలిసిందే.

## ఎలా హామీ ఇచ్చారో.. అలా అమలు చేయండి



**న్యూఢిల్లీ, జూలై 21:** రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడానికి న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని, అది తెలిసీ బీసీలను తప్పుదోవ పట్టిస్తూ వారి ప్రయోజనాలతో కాంగ్రెస్ చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చిన ప్రతీ అంశాన్నీ సమీక్షించే అధికారం తమకు ఉందని సుప్రీంకోర్టు పలుమార్లు చెప్పిన విషయం కాంగ్రెస్ మంత్రులకు, న్యాయ సలహా దారులకు తెలియదా? అని ప్రశ్నించారు. తొమ్మిదో షెడ్యూల్‌ను చూపిస్తూ కేంద్రంపై నిందలు వేయకుండా, 42 శాతం రిజర్వేషన్ల హామీని ఏ విధంగా ఇచ్చారో ఆ విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఢిల్లీకి వచ్చిన రాంచందర్‌రావు సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి న్యాయపరమైన చిక్కులను పరిష్కరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తమను నమ్మించిందని చెప్పారు. ఇప్పుడు కొత్తగా తొమ్మిదో షెడ్యూల్ ప్రస్తావన చేయడం అనేది ఎన్నికలు పెట్టకుండా ఉండటానికి వేస్తున్న నాటకంగా భావించాల్సి ఉంటుందని అన్నారు.

# జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా!

## పార్లమెంటు సమావేశాల తొలిరోజే ఉపరాష్ట్రపతి సంచలన నిర్ణయం

- అనారోగ్య కారణమంటూ రాష్ట్రపతికి లేఖ - రెండేళ్ల పదవీకాలం ఉండగానే విరమణ
- అనారోగ్యం కాదు.. రాజకీయ కారణాలే - ధన్‌ఖడ్ నిర్ణయంపై విశ్లేషకుల అంచనా
- సెప్టెంబరు 19లోపు ఉపరాష్ట్రపతి ఎన్నిక - అప్పటిదాకా డిప్యూటీ చైర్మన్‌కు బాధ్యతలు



**న్యూఢిల్లీ, జూలై 21:** ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజునే... తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాల రీత్యా వైద్య సలహా మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా లేఖ పంపించారు. సోమవారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ధన్‌ఖడ్ స్వయంగా తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. ఆయన సోమవారం సాయంత్రం వరకు రాజ్యసభలో క్రియాశీలంగా ఉన్నారు. ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామా వెనుక రాజకీయ కారణాలుండవచ్చునని ఢిల్లీలో చర్చలు జరుగుతున్నాయి. రాజ్యాంగంలోని 67(ఎ) అధికరణ కింద తాను రాష్ట్రపతికి రాజీనామా లేఖను సమర్పించానని జగదీప్ ధన్‌ఖడ్ వెల్లడించారు. ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యమిచ్చేందుకు వైద్య సలహాను అనుసరించి తాను వెంటనే రాజీనామా చేస్తున్నట్లు ఆయన రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతిగా ఉన్న కాలంలో ఇచ్చిన మద్దతు, విశ్వాసం, గౌరవాలకు గాను ప్రధానమంత్రికి, ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. మహోన్నత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉప రాష్ట్రపతిగా తాను ఎన్నో అమూల్యమైన అనుభవాలు, అంతర్గత విషయాలను తెలుసుకున్నానని చెప్పారు. ఈ కీలక సమయంలో దేశంలో చెప్పుకోదగ్గ ఆర్థిక ప్రగతి, అసాధారణమైన అభివృద్ధిని చూడగలగడం తనకెంతో సంతృప్తి ఇచ్చిందని తెలిపారు. దేశ చరిత్రలో పరిణామాత్మకమైన సమయంలో దేశసేవ చేయడం తనకు లభించిన గౌరవంగా అభివర్ణించారు. ధన్‌ఖడ్‌కు వచ్చే ఏడాది ఏప్రిల్‌తో 75 ఏళు పూర్తవుతాయి.

### రెండేళ్లు ఉండగానే

వెంకయ్యనాయుడి తర్వాత 2022లో ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన ధన్‌ఖడ్ నిజానికి 2027 ఆగస్టు 10 వరకు పదవిలో కొనసాగాల్సి ఉన్నది. ఆయన పైకి అనారోగ్య కారణాల వల్ల రాజీనామా చేసినట్లు చెబుతున్నప్పటికీ అంతర్గత రాజకీయ కారణాల వల్ల ఆయన తప్పుకొని ఉండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఇంతవరకూ ఏ ఉప రాష్ట్రపతీ మధ్యలో ఆరోగ్య కారణాల రీత్యా రాజీనామా చేయలేదని, ఆరోగ్యం దెబ్బతిన్న సందర్భాల్లో కూడా పదవిలో కొనసాగారని చెబుతున్నారు. ఇద్దరు ఉప రాష్ట్రపతులు మాత్రం రాష్ట్రపతి పద వికి పోటీ చేసేందుకు మధ్యలో రాజీనామా చేశారు. వీరిలో వి.వి.గిరి 1969 జూలై 20న రాజీనామా చేయగా, ఆర్.వెంకట్రామన్ 1987 జూలైలో రాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మన్‌గా బా?ధ్యతలు నిర్వరిస్తున్న సమయంలో ఉపరాష్ట్రపతి అనారోగ్యానికి గురైతే వైస్ చైర్మన్ బాధ్యతలు నిర్వర్తించిన సందర్భాలున్నాయని, ప్యానెల్ చైర్మన్లు కూడా ఉంటారని, అందువల్ల ధన్‌ఖడ్ రాజీనామాకు ఇతరత్రా కారణాలుండవచ్చునని ఊహాగానాలు వినబడుతున్నాయి. అయితే, ఈ ఏడాది మార్చిలో దన్‌ఖడ్ గుండె సంబంధ సమస్యతో ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరారు. గత నెల కుమాయు విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవంలో స్పృహతప్పి పడిపోయారు. నిజానికి సోమవారం రాజ్యసభ సమావేశమైనపుడు ధన్‌ఖడ్ మామూలుగా వ్యవహరించారని, సభను సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారని రాజకీయ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. అయిదుగురు కొత్త సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ధన్‌ఖడ్.. ప్రశ్నోత్తరాల సమయాన్ని రద్దు చేసి ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరగాలన్న విపక్షాల డిమాండ్‌ను తోసిపుచ్చారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్లు దొరకడాన్ని తీవ్రంగా తప్పుబట్టిన ధన్‌ఖడ్.. ఆయన అభిశంసనపై రాజ్యసభలో చర్చ నిర్వహించాల్సి ఉంది. ప్రతిపక్షాలు సమర్పించిన తీర్మానం నోటీసుపై రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు తగు చర్యలు తీసుకొమ్మని ఆయన సమాచారం కూడా పంపారు. అంతా సవ్యంగానే జరుగుతున్నట్లు కనిపిస్తున్న సమయంలో ధన్‌ఖడ్ ఎందుకు రాజీనామా చేశారో రాజకీయ వర్గాలకు అంతుబట్టడం లేదు.

## బీసీ రిజర్వేషన్లకు నమూనాగా తెలంగాణ!

- 24న ఢిల్లీకి రేవంత్.. రాహుల్‌తో భేటీ
- కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరనున్న సీఎం
- 25న ఓబీసీ సమ్మేళన్‌కు హాజరు కానున్న నేతలు



**హైదరాబాద్/న్యూఢిల్లీ, జూలై 21:** దేశ వ్యాప్తంగా ఓబీసీలకు రిజర్వేషన్లను పెంచే విషయంలో తెలంగాణను ఏఐసీసీ నమూనాగా తీసుకోనుందా? ఈ నమూనా చూపుతూ ఉద్యమ కార్యాచరణను ఖరారు చేయాలని భావిస్తోందా? అంటే.. అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కులగణన, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల అంశంపై తమ ఎంపీల ద్వారా కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఏఐసీసీ భావిస్తోంది. విద్య, ఉద్యోగాలు, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన రెండు బిల్లులూ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఆ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని భావిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. 24న డిప్యూటీ సీఎం భట్టి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్‌తో కలిసి ఢిల్లీకి వెళ్లనున్నారు. తొలుత ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీతో భేటీ అయి.. విద్య, ఉద్యోగాలు, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిన ఆవశ్యకత, రాష్ట్రంలో కులగణన జరిగిన తీరును వివరించనున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించిన సంగతిని ప్రస్తావించనున్నారు. అదే రోజు సాయంత్రం ఇందిరాభవన్‌లో జరగనున్న కాంగ్రెస్ ఎంపీల సమావేశంలో ఆయా అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. రెండు బీసీ బిల్లులకూ ఆమోద ముద్ర వేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఎంపీలను కోరనున్నారు. ఏఐసీసీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో 25న ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో భాగేదారీ న్యాయ సమ్మేళన్ నిర్వహించనున్నారు.

# కమ్యూనిస్టు దిగ్గజం వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూత

- 101 ఏళ్ల సుదీర్ఘ జీవన ప్రస్థానం
- అవినీతిని సహించని రాజీలేని వైఖరి.. సొంత పార్టీ నేతలపైనా విమర్శలు
- ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్ సంతాపం

**తిరువనంతపురం/హైదరాబాద్, జూలై 21** కేరళ మాజీ సీఎం, భారత కమ్యూనిస్టు ఉద్యమ దిగ్గజ నేతల్లో ఒకరైన వెలిక్కాకతు శంకరన్ అచ్యుతానందన్ తుదిశ్వాస విడిచారు. గత నెల 23వ తేదీన గుండెపోటుకు గురైన వీఎసను.. తిరువనంతపురంలోని ఓ ఆస్పత్రిలో చేర్చారు. ఐసీయూలో చికిత్స తీసుకుంటున్న క్రమంలో ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించి సోమవారం కన్నుమూశారు. ఆయన వయసు 101 ఏళ్లు. వీఎసగా ప్రసిద్ధినొందిన అచ్యుతానందన్.. కేరళలో అత్యంత ప్రజాకర్షణ కలిగిన నేతల్లో ఒకరిగా, రాజీ లేని సీపీఎం నాయకుడిగా పేరొందారు. వీఎస్ మరణం పట్ల ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్ తదితరులు సంతాపం ప్రకటించారు. అతి సాధారణ నేపథ్యం నుంచి కేరళలోనే అతిపెద్ద మాస్ లీడర్‌గా వీఎస్ ఎదిగారని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ పేర్కొన్నారు. ఎఝువ సామాజిక వర్గానికి చెందిన (కల్లుగీత కార్మిక) కుటుంబంలో 1923 అక్టోబరు 20వ తేదీన అచ్యుతానందన్ జన్మించారు. ఆయనకు నాలుగేళ్ల వయసు ఉన్నప్పుడు తల్లి, 11 ఏళ్ల వయసులో తండ్రి మరణించారు. బాల్యంలోనే కష్టాలను ఈదుకుంటూ వచ్చిన వీఎస్.. 17 ఏళ్ల వయసులో సీపీఐలో చేరి.. పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. 1946లో ట్రావెన్‌కోర్‌లో జరిగిన సాయుధ తిరుగుబాటులో పాల్గొని, నాలుగేళ్లు జైలు శిక్షకు గురయ్యారు. 1964లో సీపీఐ నుంచి ఒక వర్గం చీలిపోయి సీపీఎంను ఏర్పాటు చేసింది.

# పాలకుర్తి మండలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

## స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి




**తొలి సమయం పాలకుర్తి జూలై 21**
పాలకుర్తి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపిన ఎమ్మెల్యే పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్దిదారులకు ఆహార భద్రత పథకం కింద కొత్త రేషన్ కార్డులు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశాయి. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదు. పేదలు ఎన్నిసార్లు ప్రయత్నించినా, వారి మొరల్ని పెదవిపైకి తీసుకురాలేకపోయారు. కాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలో, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించింది. ఆహార భద్రతతో పాటు, రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని, ఇది న్యాయమైన హక్కుగా పరిగణించాలని అన్నారు. పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంం టోందని తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, అధికారులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. లబ్దిదారులు తమకు రేషన్ కార్డు అందించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు..

# కొండచిలువ పట్టుకున్న సాగర్ స్నేక్స్ సొసైటీ సభ్యులు

**తొలి సమయం పెబ్బేరు**
పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామంలోని ఓ నివాసంలో కొండచిలువను స్నేక్ సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు చీర్ల కృష్ణ సాగర్ పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామంలో పెళ్లూరి కృష్ణయ్య మూడో సంతానమైన పెళ్లూరు చెన్నకేశవులు ఆదివారం రాత్రి భోజనం చేసి 10 గంటల సమయంలో ఇంటికి వచ్చి వరండాలో పరుపులు వేసుకొని పడుకోన్నాడు గాడ నిద్రలోకి జారుకున్నాడు సరిగ్గా తెల్లవారుజామున 3:45 గంటల సమయంలో కుక్కలు అరుస్తున్న శబ్దాని విని లేచి పడుకున్న పరుపులో ఏదో కదులుతున్నట్లు గ్రహించి చూడగా బుష్,బుష్ అని శబ్దాలను విని పక్కన చూడగా పరుపు పక్కనే కొండచిలువను చూసి తీవ్ర భయాందోళనకు గురై వెంటనే పెద్ద నాయన సాయన్నకు సమాచారం ఇవ్వడంతో ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఇంటి పక్కలో ఉన్న పెళ్లూరు మల్లేష్ కి సమాచారం ఇవ్వగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న సాగర్ స్నేక్స్ సొసైటీ అధ్యక్షులు చీర్ల కృష్ణసాగర్ కి తెల్లవారుజామున 4గంటల సమయంలో ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే అతని శిష్య బృందాన్ని వెంటబెట్టుకొని చెలిమిళ్ళ గ్రామం కృష్ణయ్య ఇంటికి చేరుకొని ఇంటి మెట్ల కింద దాగి ఉన్న కొండచిలువను ఎంతో కష్టపడి సురక్షితంగా బంధించడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కృష్ణ సాగర్ మాట్లాడుతూ...గ్రామస్తులకు ఎవరికైనా ఏ పాములు వన్యప్రాణులు కనబడినతే వెంటనే సంబంధిత ఫారెస్ట్ అధికారులకు తెలియజే యగలరని సూచించారు. బంధించిన కొండచి



లువను సురక్షితమైన అడవి ప్రాంతంలో ఫారెస్ట్ అధికారుల సమక్షంలో వదిలివేస్తానని తెలిపారు.కొండచిలువ పొడవు 7 ఫీట్లు, బరువు 13 కేజీలు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయ్, సాగర్ స్నేక్స్ సొసైటీ సభ్యులు చిలుక కుమార్ సాగర్,అవినాష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూలై 23న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

## పిడిఎస్‌యు,ఎస్ ఎఫ్ ఐ,ఎ ఐ ఎస్ ఎఫ్.




**తొలి సమయం, ఇల్లందు.జూలై, 21.**
విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ,జూలై 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతు ఇల్లందు పట్టణ కేంద్రంలో ఏలూరి లక్ష్మీనారాయణ భవనం లొ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ , ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యుడు బి.కిషన్, పి డి ఎస్ యు ఇల్లందు పట్టణ కోశాధికారి గంగాధరి గణేష్, ఎ ఐ ఎస్ ఎఫ్ పట్టణ అధ్యక్షుడు ఈ.రాజేష్,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు శ్యామ్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకుగత మూడు సంవత్సరాల నుండి రావలసిన స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ 8600 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉండడంతో , విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని, వేధిస్తున్నారని. గత ప్రభుత్వం మన ఊరి ,మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను ,వంటశాలలను ,పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ -ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు, మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. అమ్మాయిలు,అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు . కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని భవనాలు,మరుగుదొడ్లు, మూత్రశాలలు,వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఏ ఒక్క ప్రైవేటు ,కార్పోరేట్ విద్యా సంస్థలు నడవడం లేదు. ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దోపిడి చేస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు,కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలి. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని తదితర డిమాండ్స్ పైన జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధావులు సహకరించి విజయవంతం చేయాలని ఈ సంధర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి డి ఎస్ యు రాజోలు మహేష్, నాగరాజు ఎస్ఎఫ్ఐ నాయకులు కిషోర్. పి డి ఎస్ యు బి.భార్గవ్ ఎ ఐ ఎస్ ఎఫ్ సాయి తదితరులు పాల్గొన్నారు

# వర్షాకాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు

**తొలి సమయం దంతాలపల్లి జూలై 21 2025**:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల భారీ వర్షం కురుస్తుంది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు, పలుచోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురుసే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ సూచన ప్రకారం, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాకూడదని.. ముఖ్యంగా వరద నీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని మేధావులు సూచిస్తున్నారు .వర్షాలతో అప్రమత్తంగా ప్రజలు ఉండాలివచ్చే రెండు మాసాలు వర్షాలు, వరదలు వచ్చే కాలం అందుకే ఎవరికి వాళ్లు తీసుకునే తగు జాగ్రత్తలు ప్రాణనష్టాన్ని, ఆస్తి నష్టం నివారించే అవకాశం ఉంటుందని, అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లొద్దు అని, కుదిరితే కొన్ని రోజులు వరకు సరిపడే తగినన్ని ఆహార పదార్థాలు, నిత్యవసర సరుకులు, నీటి నిల్వ చేసుకుని అత్యవసరమైన మందులు అందుబాటులో




ఉంచుకోవాలని, ఈ వర్షాలు ఉన్నన్ని రోజులు వేడి చేసిన నీటిని మాత్రమే తాగండి, వర్షం నీరు నిలువ ఉంటే దోమలు ఉత్పత్తి అవకాశం ఉంటుంది కావున మీ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ, క్రిమిసంహారకాలను ఉపయోగించండి, విద్యుత్తు తో అప్రమత్తంగా ఉండాలివర్షపు నీరు ఇంట్లో ఎక్కువ చేరితే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. రోడ్లపై నడిచే వాళ్లు పక్కన ఉండే కరెంటు స్తంభాలను తాకకుండా నడవండి. తడిచేతులతో ఇంట్లో ఉన్న స్విచ్ లను ముట్టుకోరాదు అని ప్రముఖులు సూచిస్తున్నారు

# మానవత్వాన్ని చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ వెంకట్






**తొలి సమయం, ఇల్లందు.జూలై, 21.**
విధి లో భాగంగా మహబూబాద్ ఇల్లందు డ్యూటీ చేస్తున్న క్రమంలో, ప్యాసింజర్లు ఎవరో మొబైల్ ఫోన్ బస్సులో మర్చిపోయారు. వెంటనే డిపో అధికారికి తెలపడంతో. ఈ సెల్ కు సంబంధించి న వారు ఎవరైనా వస్తే వారి వివరాలు తెలుసుకొని వారికి ఈ ఫోను ను ఇచ్చేస్తామని తెలియజేశారు. కొద్ది గంటల వ్యవధిలోనే సెల్ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి డిపోకు రావడంతో అతని ఫోను డిపో సెక్యూరిటీ, కండక్టర్ వెంకట్ కలిసి అతని మొబైల్ ను ఇవ్వడంతో అతను ఆర్టీసీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 21.**
ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు లబ్ధిదారులకు మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కొరం కనకయ్య లబ్ధిదారులకు సోమవారం క్యాంపు కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బొజ్జాయి గూడెం గ్రామానికి చెందిన చితురీ నిర్మల కు సీఎం ఆర్ ఎఫ్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి అరేమ్ కిరణ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానితులు కనిపిస్తే ప్రశ్నించే తత్వం రావాలి

## ఇల్లందు డిఎస్పి చంద్రభాను



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 21.**
ఇల్లందు పరిధిలోని 21 ఏరియాలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను నేతృత్వంలో సబ్ డివిజన్ పోలీసులు నిర్బంధ తనిఖీ (కార్డెన్ సెర్చ్) నిర్వహించారు.. ఈ తనిఖీల్లో 68 ద్విచక్ర వాహనాలు 12 ఆటోలు రెండు కార్లను స్వాధీనం చేసుకొని వాటి పత్రాలను పరిశీలిస్తున్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని డిఎస్పీ తెలిపారు.. ఈ సందర్భంగా స్థానికులను ఉద్దేశించి డిఎస్పి మాట్లాడుతూ.. 100 సంవత్సరాల బొగ్గు గనుల చరిత్ర కలిగిన ఇల్లందు ప్రాంతానికి ఒక ప్రత్యేకత ఉందని దాన్ని కాపాడుకునేలా కృషి చేయాలన్నారు. మీ ప్రాంతంలో అనుమానితులు కనిపిస్తే వివరాలు ఆరా తీసి కొత్త వారు ఇటు రావాలంటే భయపడే పరిస్థితి రావాలన్నారు. పరిచయం లేని కొత్త వారికి ఆశ్రయం కల్పించవద్దని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారుకార్యక్రమంలో టేకులపల్లి సిఐ సురేష్ గుండాల సీఐ రవీందర్, ఎస్సైలు శ్రీనివాసరెడ్డి, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని, ఆకస్మికంగా తనీకి చేసిన ఎమ్మెల్యే : కోరం కనకయ్య.



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 21.**
ఇల్లందు పట్టణంలో రూ 38 కోట్లతో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం పనులను శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. సోమవారం జెకే కాలనీ నందు నిర్మిస్తున్న నూతన ఆస్పత్రి భవనాన్ని ఎమ్మెల్యే కోరం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టుకి సూచించారు. వీలైనంత త్వరగా ఆసుపత్రిని ప్రారంభించేలా నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వంద పడకల ఆసుపత్రి ద్వారా ప్రజలకు అధిక- నాణ్యత వైద్య సంరక్షణను అందించగలం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రాము, మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిధులు దుర్వినియోగం చేయకండి

## నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్



**తొలి సమయం మహబూబాబాద్ జిల్లా జూలై 21:** సోమవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్ రోజు స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇల్లు పేదోడి ఇంటికల నెరవేర్చడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటుచేసిన పథకం నిధులు దుర్యోగం చేయకూడదని అన్నారు, దానిలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు,కలెక్టర్ల స్థాయి,నుంచి పరిశీలన చేస్తూ నిధులు దిరుని యోగం చేయకుండా చూసినట్లయితే పేదోడికి న్యాయం జరుగుతుందని ప్రభుత్వ అధికారులను ప్రభుత్వాన్ని కోరారు, ఎవరైనా ఇందిరమ్మ ఇల్లు నిధులు పక్క దారి పట్టించినట్లయితే వారిని కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు, ముఖ్యంగా గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి వరకు పకడ్బందీగా నిర్మాణం చేపట్టాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆలిండియా ప్రజా లేబర్ పార్టీ అధ్యక్షుడు బట్టు శ్రీనివాసు,మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ గాదె కృష్ణ,తదితరులు పాల్గొన్నారు,

# రోడ్లు, వంతెనల నిర్మాణంలో నాణ్యతా లోపంపై బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్



**తొలి సమయం దంతాలపల్లి జూలై 21, 2025:** దంతాలపల్లి మండలం లోపెద్దముప్పారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్ల నిర్మాణం, వంతెనల పునర్నిర్మాణంలో తీవ్ర అవినీతి, నాణ్యతా లోపాలు చోటుచేసుకున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను తీవ్రంగా ఖండించారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.శ్రీను మాట్లాడుతూ, “రోడ్లు దెబ్బతిన్నాయి, సూచిక బోర్డులు చెరువులో పడిపోయాయి. ఇది నిర్మాణంలో ఉన్న నాణ్యతా లోపానికి, అవినీతికి నిదర్శనం. పెద్దముప్పారం అంజనేయ స్వామి ఆలయం వద్ద రూ. 2 కోట్ల అవినీతి ఆరోపణలపై గౌరవ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచందర్ నాయక్ తడిబట్టలతో స్నానం చేసి తన నిజాయితీని నిరూపించుకోవాలని బీఎస్పీ సవాల్ చేస్తుంది” అని అన్నారు.ప్రజాధనం దుర్వినియోగంపై ఆందోళన:కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, వాటిలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని శ్రీను ఆరోపించారు. దంతాలపల్లి, పెద్దముప్పారం, కుంటపల్లి మధ్య 10 కిలోమీటర్ల డబుల్ రోడ్డు నిర్మాణానికి కేటాయించిన రూ. 14 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. “ప్రజల చెమట చుక్కలతో వచ్చిన పన్నులతో ప్రభుత్వాలు నడుస్తాయి. ప్రశ్నించడం భారతీయుల ప్రాథమిక హక్కు అని భారత రత్న డాక్టర్ రమాబాయి సవితా అంబేద్కర్ రాజ్యాంగంలో స్పష్టం చేశారు” అని ఆయన గుర్తుచేశారు.అవసరమైన ప్రాజెక్టుల తక్షణ పూర్తికి డిమాండ్: పెద్దముప్పారం – దంతాలపల్లి పాలేరు వాగుపై చెక్‌డ్యామ్ బ్రిడ్జి: రూ. 8 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలని బీఎస్పీ డిమాండ్ చేసింది. చీకటాయపాలెం – పెద్దముప్పారం బ్రిడ్జి: 1 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరై, అగ్రిమెంట్ కూడా పూర్తయినప్పటికీ పనులు ముందుకు సాగడం లేదని శ్రీను ఆందోళన వ్యక్తం చేశారు. గౌరవ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ గారు ఈ విషయంపై దృష్టి సారించి త్వరగా నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, నాణ్యమైన నిర్మాణాలను పూర్తి చేసి, ప్రజాధనాన్ని సక్రమంగా వినియోగించాలని బీఎస్పీ డిమాండ్ చేస్తోంది. లేనిపక్షంలో, బహుజన సమాజ్ పార్టీ ప్రజల పక్షాన పోరాటానికి వెనుకాడదని ఎడ్ల శ్రీను స్పష్టం చేశారు.

# రేషన్ కార్డులు పేదలకు సంజీవని ఎమ్మెల్యే నాయిని



**తొలి సమయం హనుమకొండ జూలై 21** రేషన్ కార్డులు నిరుపేదలకు సంజీవనిలాంటివని, వాటి వల్ల ఎంతోమందికి జీవనాధారం లభిస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండ గోకుల్‌నగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో 2469 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరోగ్యశ్రీ, 104, 108 సేవలు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను గుర్తుచేశారు.ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తూ, పేదలకు ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, రుణమాఫీతో పాటు సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు కొనసాగిస్తున్నట్టు చెప్పారు. గత పాలకులు ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శిస్తూ, ప్రస్తుతం తాము అర్హులైన వారికి న్యాయం చేస్తుండటాన్ని వారు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. తన పుట్టినరోజు అయినప్పటికీ ఈ కార్యక్రమాన్ని రద్దు చేయకుండా ప్రజల కోసం నిర్వహించామని ఎమ్మెల్యే అన్నారు.

# పాకాల సరస్సు పరిరక్షణపై లోక్‌సభలో డా. కడియం కావ్య ప్రశ్న



**తొలి సమయం వరంగల్ జూలై 21** గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు, పాకాల సరస్సు పరిరక్షణ, ఎకోటూరిజం అభివృద్ధిపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఆమె ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.అక్రమ ఇసుక తవ్వకాలు గోదావరి పరిసర ప్రాంతాల పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయని ఎంపీ కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా మొక్కల పెంపకం, పచ్చదనం పెంపు, పాకాల వన్యప్రాణి సంరక్షణ తదితర అంశాలపై కేంద్రం చేపడుతున్న చర్యలపై ఎంపీ వివరాలను కోరారు.ఇసుక అక్రమ రవాణా నివారణకు కేంద్రం 2016, 2020లో విడుదల చేసిన మార్గదర్శకాలను అనుసరిస్తోందని, రాష్ట్ర పాలసీలను పరిగణనలోకి తీసుకుంటూ తమవైపు నుండి అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు. వరంగల్‌లో గ్రీన్ ఇండియా మిషన్ కింద చర్యలు కొనసాగుతున్నప్పటికీ, మొక్కల పెంపకానికి సంబంధించిన ప్రణాళిక వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఇంకా సమర్పించాల్సి ఉందని ఆయన చెప్పారు.

# వరంగల్‌లో మర్వాడీ దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ దాడులు

## లక్షల రూపాయల డూప్లికేట్ ఎలక్ట్రిక్ వస్తువులు స్వాధీనం



**తొలి సమయం వరంగల్ జూలై 21** వరంగల్ నగరంలోని పలు మర్వాడీ దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, డూప్లికేట్ ఎలక్ట్రికల్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఎలక్ట్రికల్ వైర్లు, స్విచ్‌లు, ప్లగ్ టాప్స్, మినీ సర్క్యూట్ బ్రేకర్లు వంటి నకిలీ ఉత్పత్తులను వేలాది రూపాయల విలువైన వస్తువులుగా గుర్తించారు. మొత్తం విలువ లక్షల రూపాయలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ దుకాణదారులు గతంలోనూ అనేకసార్లు నకిలీ సరుకుల అమ్మకానికి పట్టుబడ్డా, మళ్లీ అదే కార్యకలాపాలు కొనసాగించడం అధికారుల నిర్లక్ష్యానికి ఉదాహరణగా నిలుస్తోంది.స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. “ఈ మర్వాడీ వ్యాపారులు ఎలక్ట్రికల్ వస్తువులే కాదు, ఏ వస్తువైనా వాడే వస్తువా, తినే వస్తువా నకిలీ సరుకులు విక్రయిస్తూనే ఉన్నారు. తెలిసినా కస్టమర్లు ఇంకా అక్కడే కొనుగోలు చేయడం వాళ్లకు బలం ఇచ్చింది,” అని ఓ స్థానిక నివాసితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.విశ్వసనీయత మరియు నాణ్యతపై ప్రజల అవగాహన పెరగకపోతే, ఇటువంటి ప్రమాదకరమైన నకిలీ వ్యాపారాలు మరింత విస్తరించవచ్చని చైతన్యవంతులు హెచ్చరిస్తున్నారు అధికారులు మరింత గట్టి చర్యలు తీసుకుని, వ్యాపార లైసెన్స్ రద్దు సహా, నేరపూరిత కేసులు నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**తొలి సమయం వరంగల్ జూలై 21**



ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లిభట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సితక్క, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం. నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.వర్షాలు, వానాకాలం సాగు, సీజనల్ వ్యాధుల నివారణ, రేషన్ కార్డుల పంపిణీ పురోగతి తదితర అంశాలపై ఈ సమీక్ష జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశంలో

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**తొలి సమయం వరంగల్ జూలై 21**



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కె.ఆర్. నాగరాజు, దొంతి మాధవ్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బస్వారాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యే నాయినితో క్షణాలు పంచుకుని ఆయన ఆరోగ్యం, ఆయురాయం కాంక్షించారు. అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్ 2024 కు బీఆర్ఎస్ మద్దతు

**తొలి సమయం వరంగల్ జూలై 21**



న్యూఢిల్లీ ఓడరేవులు, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రవేశపెట్టిన “బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్ %-% 2024”కు బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. పార్లమెంటులో ఈ బిల్లుపై మాట్లాడిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, వాణిజ్య పారదర్శకతకు ఇది దోహదమని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి విదేశాలకు ఎగుమతులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ బిల్లుతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మరింత ఉపయోగమవుతుందని తెలిపారు. ఈ-బిల్లులకు చట్టబద్ధ గుర్తింపు ఇవ్వాలన్న అభిప్రాయం ఆయన వ్యక్తం చేశారు.

# ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీ

**తొలి సమయం దంతాలపల్లి జూలై 21 2025:**



వరంగల్ ఖిఖమ్మం జాతీయ రహదారి 563 పై మాటేడు పొలిమేర బొడ్లాడ అడ్డ రోడ్డు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం సోమవారం తెల్లవారుజామున జరిగింది. ఇట్టి ప్రమాదంలో లారీలో ఉన్న డ్రైవర్, క్లీనర్ కి తీవ్ర గాయాలయ్యాయి, ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తును చేస్తున్నారు. పూర్తి వివరాలు సేకరిస్తున్నారు

# డా, బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం పాలకుర్తి జులై 21** పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువత, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.“డా. బీఆర్ అంబేద్కర్ సమాజానికి దారి చూపిన మహానాయకులు. ఆయన కలలు కన్న సమాజం%-%సమానత్వంతో, న్యాయంతో కూడిన సమాజాన్ని ఏర్పాటు చేయడమే మన లక్ష్యం. విద్య, స్వయాభివృద్ధి, సమాన హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలవాలి, అని పేర్కొన్నారు. అంతేకాదు, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన దిశలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి వర్గానికీ సామాజిక న్యాయం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు..అంబేద్కర్ విగ్రహం గ్రామ యువతకు మార్గదర్శకంగా నిలవాలని, సమాజ సేవకు చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు..

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జోడెడ్ల లాగా పనిచేస్తుంది...

- స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే కాంగ్రెస్ కమిటీలు..
- మీ ఊరిలో మీరే రేవంత్ రెడ్డి అని,మీరే కోమటిరెడ్డి వెంకట రెడ్డి అని పార్టీ శ్రేణులకు సూచించారు.
- ఏఐసీసీ సెక్రెటరీ, జిల్లా ఇంచార్జ్ సంపత్ కుమార్.
- పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,కొండేటి మల్లయ్య,గుమ్మల మోహన్ రెడ్డి...

**నల్లగొండ, జులై 21**

సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయాలని ఏఐసీసీ సెక్రెటరీ, జిల్లా ఇంచార్జ్ సంపత్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండలోని మంత్రి కోమటి రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సంస్థగత పునర్నిర్మాణంలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాల సమావేశం ఏర్పా టు చేయడం జరిగిందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం లో ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ కుటుంబ పాలన సాగించిందని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని ధ్వజ మెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తుందని వెల్లడించారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తూ దేశంలోనే ఆగ్రగామిగా నిలు స్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ- ప్రభుత్వం జోడెడ్ల లాగా పనిచేస్తుందని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని తెలిపారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లి ప్రజలకు అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్ని కలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసినప్పుడే స్థానిక సం స్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతనే మండల కాంగ్రెస్ పార్టీ కమిటీలను వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా కమిటీలో పనిచేసే వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రతి నియోజకవర్గం నుంచి ఇద్దరికీ రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్, బోర్డు డైరెక్టర్లుగా సామాజిక సమతుల్యత పాటించి అవకాశం కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. ఇందుకోసం స్థానిక ఎమ్మెల్యేల ద్వారా ప్రతి పాదనలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసినప్పుడే ఏ ఎన్నికలలో నైనా విజయం సాధ్యపడుతు దన్నారు.మీ ఊరిలో మీరే రేవంత్ రెడ్డి అని, మీరే కోమటిరెడ్డి వెంకట రెడ్డి అని పార్టీ శ్రేణులకు సూ చించారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని, ఆదిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలని తెలిపారు.పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు.త్వరలో జరిగే ఎన్నికలలో అందరూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం సన్న బియ్యం పంపిణీ,కొత్త రేషన్ కార్డులతో పాటు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అ మలవుతున్నాయని తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గడి గురుజు ప్రాంతంలో నిర్మాణాలకు అనుమతులు

- అనుమతుల నిర్మాణం కోసం కృషి చేసిన జువ్వాడి నర్సింగరావు..

**కోరుట్ల,జులై 21**

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కృషి వల్లనే కోరుట్ల పట్టణంలోని గడి గురుజు ప్రాంతంలో నూతన కట్టడాలకు అనుమతులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కోరుట్ల మున్సిపల్ కార్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగిందని పలువురు కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణ గడి గురించి ప్రాంతంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు వసీం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కయ్యుమ్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సోగ్రాబి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, ఏఆర్ అక్బర్ లు మాట్లాడుతూ కోరుట్ల గడి గురుజు ప్రాంతంలో 300 ఫిట్ల లోపు నూతన కట్టడాలకు ప్రభుత్వ అనుమతి ఇవ్వకపోవడంతో కోరుట్ల గడి గురుజు ప్రజలు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు గడి గురుజు ప్రాంత ప్రజల కోరిక మేరకు ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆర్కిటెక్చర్ విభాగం అధికారులను కలిసి ఇట్టి విషయం వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఆర్కిటెక్చర్ విభాగం



అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి ఆ ప్రాంతంలో మెమో 8/2153/2013 ప్రకారం గడి గురుజు ప్రాంతంలో 15 ఫీట్ల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు ఇతర కార్యకలాపాలు అనుమతులు జారీ చేయవద్దని మున్సిపల్ కమిషనర్ కి తెలియజేశారు. మిగిలిన ప్రాంతాల్లో అనగా 15 ఫీట్ల పరిధి దాటి తరువాత ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతులు జారీ చేయాలని వాటికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లకు జయేశ్ రంజన్ ఆర్డినెన్స్ జారీ చేశారు. ఇట్టి విషయమై కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరిక మేరకు 15 పిట్ల పరిధి దాటి ఇళ్ల నిర్మాణం చేసుకోవచ్చని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్కిటెక్చర్ విభాగం అధికారులు అనుమతులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీరు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సౌకర్యార్థం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విషయాన్ని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్కిటెక్చర్ విభాగం అధికారులకు విన్నవించి ప్రజల సౌకర్యార్థం ఇంటి నిర్మాణాల కోసం జువ్వాడి నర్సింగరావు కృషి చేస్తే అది మేమే చేశామని స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ నేతలు వాట్సాప్ గ్రూపులో ఫేస్బుక్ లో ట్విట్టర్లలో పెట్టుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి తప్ప ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని తానే చేశానని చెప్పుకోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జువ్వాడి నర్సింగరావు ఓడిపోయిన ప్రజాభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గడి గురుజు ప్రాంతంలో ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదు కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జువ్వాడి నర్సింగరావు కృషి వలన గడి గురుజు ప్రాంతంలో 15 ఫీట్లు దాటిన తర్వాత ఇంటి నిర్మాణాలకు ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు...

# ఈనెల 25 నుండి అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డులు పంపిణీ

- యూరియా పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి..
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి..
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

**సంగారెడ్డి,జులై 21**

ఈ నెల 25 నుంచి ఆగస్టు 10వ తేదీ లోపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రేషన్ కార్డుల పంపిణీ, సాగునీటి వనరులు, ఎరువుల పంపిణీ పర్యవేక్షణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని సీఎం వెల్లడించారు. గతంలో రేషన్ షాపులు, నిత్యావసర సరుకులపై ప్రజల్లో అంతగా ఆసక్తి ఉండేది కాదని అన్నారు. ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ పెరిగిందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఈ నెల 25 నుంచి వచ్చే నెల ఆగస్టు 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని సూచించారు. ప్రతీ జిల్లాలో ప్రణాళికాబద్ధంగా రేషన్ కార్డులు పంపిణీ అయ్యేలా కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.జూన్ నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో సగటున 21 శాతం వర్షపాతం తక్కువగా నమోదైనప్పటికీ, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా రైతులను, వివిధ వర్గాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు కూడా క్షేత్రస్థాయిలో ఉంటూ పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి నీటి యాజమాన్య పద్ధతులను సమర్ధవంతంగా నిర్వహించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. యూరియా నిల్వలకు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. స్టాక్ వివరాలు ఆన్ లైన్ లో నిశిత పరిశీలన చేయాలని అన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, నిజానికి రాష్ట్రంలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో రైతులు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి భరోసా కల్పించారు. అయితే యూరియా నిల్వలను ఇతర వ్యాపార అవసరాలకు మళ్లించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూరియాను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని అన్నారు. రైతుల ప్రయోజనాల కంటే తమ ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదని సీఎం స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీకి సంబంధించి ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఈ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి, డిసిహెచ్ఓ సంగారెడ్డి, ఇరిగేషన్ డిఈభీమ్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఎమ్మెల్సీల వ్యవహారం నాకు బాధను కలిగించింది

- సాగర్ అయ్యాకట్టుకు నీటిని విడుదల చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదములు...
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మద్రాస్ కు నీళ్లు తీసుకుపోవడానికి ప్రాజెక్టుల అనుసంధానం జరిగింది...
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ,జులై 21**

సోమవారం జిల్లా కేంద్రంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష రాజకీయ నాయకులు వాడే బాష చాలా ఘోరంగా ఉందని, బాషను వాడి ప్రజల ఈసడింపుకు గురి కావొద్దన్నారు.నాగార్జున సాగర్ ఆయకట్టు కు ముందుగానే నీటి విడుదల చేయడం శుభ పరిణామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.రాజ్యాంగ పదవులను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.ఎన్నికలలో వేల కోట్లు డబ్బులు ఖర్చుపెడుతున్నారని దింతో అన్ని రాష్ట్రాల్లో అవినీతి పెరిగిపో తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఉచితాలు కూడా నియంత్రించాలన్నారు. రాజకీయ పార్టీల వైఖరి తో అధికారుల్లో అవినీతి పెరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సంఘం,సుప్రీం కోర్టు, కేంద్రం అవినీతిపై ద్రుష్టి సారించి ఎన్నికల్లో ఖర్చు చేసే విషయంలో కఠిన నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.జయ లలిత, వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏం తీసుకుపో యారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మద్రాస్ కు నీళ్లు తీసుకుపోవ డానికి ప్రాజెక్ట్ ల అనుసంధానం జరిగిందని



ఇచ్చంపల్లి నుండి నాగార్జున సాగర్కు నీళ్లు వస్తే తెలంగాణకు మేలు జరుగుతుందని చెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ ను తెలంగాణ గట్టిగా వ్యతిరేకిస్తుందని బనక చర్ల ద్వారా తెలంగాణ కి నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వైపుకు పథకాల కోసం ప్రజలు ఎదురుచూసే పరిస్థితి ఉండొద్దని ఉచితాలు తగ్గించి ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దాడిపై విలేకరులు అడిగిన దానికి అయన స్పందిస్తూ పెద్దల సభలో తీన్మార్ మల్లన్న,కల్వకుంట్ల కవిత పిర్యాదులు నాకు అందాయని ఇద్దరు ఎమ్మెల్సీల వ్యవహారం నాకు బాధను కలిగించిందన్నారు. మాది పెద్దల సభ...! గౌరవ సభ్యులు హుందాగా ప్రవర్తించా ల్సిన బాధ్యత అందరిపై ఉంది.కానీ దానికి భిన్నంగా ప్రవర్తించడం మనసుకి బాధను కలిగిస్తుంది.

# సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు..

- సాగర్ లో 250.5530 టీఎంసీలకు చేరిన నిల్వలు..
- మూడు,నాలుగు రోజుల్లో గేట్లుఎత్తే అవకాశం..
- శ్రీశైలంకు మళ్లీ పెరిగిన వరద ఉధృతి...
- ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్,తుంగభద్ర, జూరాల నుంచి దిగువకు నీటి విడుదల



**నల్గొండ,జులై 21**

నాగార్జునసాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. సోమవారం ఉదయానికి నాగార్జున సాగర్‌లోకి 67,800 క్యూసెక్కులు చేరడంతో నీటి నిల్వ 567అడుగుల్లో 250.55టీఎంసీలకు చేరుకుంది. సాగర్ నిండాలంటే ఇంకా 62టీఎంసీలు అవసరం. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద విడుదల చేస్తున్న నేపథ్యంలో మరో మూడు నాలుగు రోజుల్లో నాగార్జునసాగర్ నిండుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. జూరాల, సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,56,327 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 68 వేల క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నాయి. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 20వేల క్యూసెక్కులు, హంద్రీ నీవా కోసం 1,013 క్యూసెక్కులను ఏపీ తీసుకుంటుండగా, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 1,600 క్యూసెక్కులను తెలంగాణ తీసుకుంటోంది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కృష్ణా ప్రధాన పాయతోపాటు మలప్రభ, ఘటప్రభలు వరదెత్తుతున్నాయి. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతి పెరిగింది. ఆల్మట్టి డ్యామ్‌లోకి చేరుతున్న నీటిని దిగువకు వదిలేస్తున్నారు. నారాయణపూర్ డ్యామ్,జూరాల ప్రాజెక్టులోకి,తుంగభద్ర డ్యామ్‌కి వస్తున్న వరదను వచ్చిందొచ్చినట్టుగా దిగువన శ్రీశైలంకు విడుదల చేస్తున్నారు.

# ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల అస్వస్థత..

- 11 మంది విద్యార్థులు వాంతులు విరోచనాలతో ఆస్పత్రి పాలు..
- విద్యార్థులను ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి..



**సంగారెడ్డి,జులై 21**

సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండల పరిధిలోని మెర్గి మోడల్ కళాశాలలో 70 మంది విద్యార్థులు చదువుతున్నారు. హాస్టల్ ఒకే చోట ఉండడంతో బాలికలు హాస్టల్లో నే ఉండి చదువుతున్నారు. ఆదివారం చికెను టెండర్ పట్టిన వ్యక్తి మధ్యాహ్నం 1::00 గంటకు తెచ్చారు. అప్పుడు వండకుండా రాత్రి తొమ్మిది గంటలకు చికెను కడుగుతున్న సమయంలో దుర్వాసన రావడంతో వండవద్దని విద్యార్థులు తెలిపినప్పటికీ వంటమనిషి చికెను వండించారు. 10 గంటలకు చికెన్ భోజనం తిన్న విద్యార్థులు ఫుడ్ పైజల్ తో అస్వాస్థకు గురయ్యారు. వార్డెన్ రాజేశ్వరి, ప్రిన్సిపాల్ సువర్ణ లేకపోవడంతో విద్యార్థులకు ఆటో లో వాచ్మెన్ రాత్రి విద్యార్థులకు నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకొని వచ్చారు. హాస్టల్లో కనీసం ఏఎన్ఎం నర్సు లేకపోవడం దారుణం.కరుస్ గుత్తి ఆసుపత్రి దూరం కావడంతో సరిహద్దులో ఉన్న కర్ణాటక చిల్లర్గి గ్రామంలో వైద్యం చేసుకుంటారు. హాస్టల్లో మాత్రం నర్సు లేకపోవడంతో కనీసం రాత్రికి ఒక టాబ్లెట్ కూడా దొరకకపోవడంతో విద్యార్థులు తల్లడిల్లినారు. అందులో నలుగురు సీరియస్ గా ఉన్నారు. మిగతా 7 మంది చికిత్స పొందుతున్నారు. నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రికి స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి ఉదయం విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ సూపర్డెంట్ రమేష్ ను కోరారు. ప్రిన్సిపాల్ సువర్ణకు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని డాక్టర్ తెలిపారు..

# రాజంపేట మాజీ సర్పంచ్ భర్త పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు..

- వెల్లడించిన కామారెడ్డి టౌన్ సిఐ నరహరి..



**కామారెడ్డి,జులై 21**

రాజంపేట మాజీ సర్పంచ్ భర్త ఆమోద నాగరాజు, మరో వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు కామారెడ్డి టౌన్ సిఐ బి నరహరి తెలిపారు. మాజీ సర్పంచ్ భర్త నాగరాజు తో పాటు మరొక వ్యక్తి మదనకంటి శ్రావన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ భర్త నాగరాజు సమీప బంధువు మదనకంటి శ్రావన్ కు కామారెడ్డికి చెందిన కొండ తేజశ్రీ కి ఐదేళ్ల క్రితం పెళ్లయింది. పిల్లలు కాలేదు. వరకట్నం కోసం వేధింపులకు పాల్పడ్డారని కులం పేరుతో బూతులు మాటలు తిట్టి గాయపరిచినందుకు నాగరాజు శ్రావణ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితురాలు భర్త శ్రావణ్ రెండో పెళ్లి చేసుకున్నారని వరకట్నం కోసం వేధింపులకు పాల్పడుతున్నారని బూతు మాటలు తిడుతూ దాడి చేసినట్లు బాధితురాలు కొండ తేజశ్రీ భర్త శ్రావణ్ నాగరాజు ఇతరులపై ఫిర్యాదు చేసింది. బాధితురాలు తేజశ్రీ ఫిర్యాదు మేరకు వరకట్న వేధింపులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తో పాటు ఇతర సెక్షన్లపై కేసు నమోదు చేశారు. గతంలో కూడా రాజంపేట మాజీ సర్పంచ్ సౌమ్య పై తనపై వేధింపులకు కేసు నమోదు అయినట్లు బాధితురాలు కొండ తేజశ్రీ తెలిపారు.

# యువకుని అదృశ్యం..

- ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వగలరు...
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం-రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య..

**మిర్యాలగూడ,జులై 21**



మిర్యాలగూడ మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కుర్ర సందీప్ కనిపించకుండా పోయిన ఘటన చోటుచేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం కుర్ర సందీప్ అను వ్యక్తికీ స్నేహితుడైన షేక్ సమీర్ ఫోన్ చేసి తాను మరియు తన తండ్రి జాన్ మహమ్మద్ గోరే హైదరాబాదు నుండి వస్తున్నామని ఎవరిదన్న బైక్ తీసుకొని మిర్యాలగూడ బస్టాండ్ కు రమ్మని చెప్పగా కుర్ర సందీప్ తన పక్కింటి వ్యక్తి అయినా గౌని మధు మోటార్ సైకిల్ తీసుకుని శనివారం రోజు రాత్రి మిర్యాలగూడ కు వెళ్లి సమీర్ మరియు అతని తండ్రి జాన్ మహమ్మదులను తీసుకురావడానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరివెళ్ళినాడు. కుర్ర సందీప్ మిర్యాలగూడ బస్టాండ్ వెళ్లకుండా ఎక్కడికో వెళ్ళిపోయినాడు, ఆరోజు రాత్రి నుంచి కనపడుట లేదు అని మిస్ అయిన సందీప్ తల్లి కుర్ర ఉమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఎవరికి అయినా ఆచూకీ తెలిస్తే డైల్ 100 లేదా మిర్యాలగూడ రూరల్ పోలీస్ 8712670189 కు సమాచారం అందించగలరని తెలిపారు.

# నకిలీ మద్యం గుట్టురట్టు

**రూ.20 లక్షల విలువైన 840 లీటర్ల నకిలీ మద్యం స్వాధీనం**

**సూర్యాపేట జిల్లాలో ఐదుగురిపై కేసు నమోదు.. ఇద్దరి అరెస్టు**

**హుజూర్‌నగర్ , మేళ్లచెర్వు, జూలై 21:** సూర్యాపేట జిల్లాలో నకిలీ మద్యం తయారీ గుట్టురట్టయింది. సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం రామాపురం గ్రామంలోని ఓ షెడ్డులో కొందరు వ్యక్తులు నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్నారనే సమాచారంతో ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో రూ.20 లక్షల విలువైన 840 లీటర్ల నకిలీ మద్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మేళ్లచెర్వు మండలంలోని ఓ వైన్స్ దుకాణంలో గతంలో గుమస్తాగా పనిచేసిన రామాపురం గ్రామానికి చెందిన తోట శివశంకర్ ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. శివశంకర్ తన స్నేహితులైన రామాపురం గ్రామానికి చెందిన సూర్యప్రకాశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా దుర్గికి చెందిన శ్రీరాం మహేశ్‌తో కలిసి నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్నాడు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భారీ స్థాయిలో నకిలీ మద్యాన్ని తయారుచేసేందుకు ఈ ముఠా సన్నద్ధమైంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101